విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 27, జూన్ - 2024 4 పేజీలు

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఎంపీ వేమిరెడ్డి అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకఅభినందనలు తెలియ జేశారు. లోక్‌సభ స్పీకర్ ఎన్నిక బుధ వారం ఉదయం జరిగిన విషయం తెలి సిందే. ఈ ఎన్నికలో లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నికయ్యారు. ఓం బిర్లా వరు సగా రెండోసారి స్పీకర్ గా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ లోని స్పీకర్ చాంబర్‌లో ఓంబిర్లాను కలిసిన ఎంపీ వేమిరెడ్డి కేంద్ర విమానయానశాఖమంత్రి కింజారపు రామ్మోహన్ నాయు డు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలసి అభినందనలు తెలియజేశారు. ఎంతో అనుభవం ఉన్న ఓంబిర్లా స్పీకర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. సభ సజావుగా, సమర్థ వంతంగా నడిపేందుకు తప్పకుండా ఆయన కృషి చేస్తారని వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ఆకాం క్షించారు.

ఉద్యోగులకు అన్ని విధాల అండ : మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలోని ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రధానలక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మ దాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి స్పష్టంచేశారు. బుధవారం నగరంలోని సంతపేటలోని క్యాంపు కార్యాల యంలో ఏపి జేఏసీ నెల్లూరుజిల్లాశాఖ ఉద్యోగుల సంఘం నేతలు మంత్రిని మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుద్దేశించి మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఏర్పడిందని, ప్రభుత్వానికి ఉద్యోగులం దరూ పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రజలు, ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రధాన లక్ష్యం గా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ముందుకు సాగుతున్నారని చెప్పారు. పదేళ్ల అనంతరం రాష్ట్రమంత్రి వర్గంలో మంత్రిగా స్థానం లభించిందన్న మంత్రి ఉద్యోగు లకు తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రతిఒక్కరి సహకారంతో కూటమి అభ్యర్థులు విజయం సాధించారని, ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగామంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి జేఏసీ జిల్లాశాఖ నాయకులు అల్లంపాటి పెంచలరెడ్డి, మురళీ, డానియేల్,వైచెంచురామయ్య, శ్రీనివాసులు, మునీంద్ర, శేషయ్య, సతీష్, శివ, కె చిరంజీవీ, శరత్‌బాబు, బాబూరావు పలువురు ఉద్యోగ సంఘ నేతలుపాల్గొన్నారు.

రొట్టెలు పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

అధికారుల సమావేశంలో మంత్రులు ఆనం, పొంగూరు నారాయణలు ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు లోజులై17నుంచి జరగబోయేరొట్టెలుపండుగకు సంబంధించినఏర్పాట్లుపై అధికారులతోరివ్యూ నిర్వ హించిన మంత్రులుఆనం రామనారాయణరెడ్డి, పొం గూరు నారాయణం,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ ఎమ్మె ల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరం లోని స్వర్ణాల చెరువు వద్ద వున్న బారా షహీద్ దర్గా వద్ద జరిగే రొట్టెలు పండుగకు వచ్చేభక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండాఏర్పాట్లు చేయాలి.రొట్టెలుపండుగఅనేది ఒక కులానికి ఒకమతానికిసంబంధించినపండుగ కాదు.బారా షాహిద్ దర్గా వద్ద అభివృద్ధి పనులు 20 శాతం మాత్రమే జరిగాయి,మిగిలిన పనులు కూడా పూర్తి చేసేదానికి కృషి చేస్తాబారా షాహిద్ దర్గా పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయరాదు,అలా ఎవరైనా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు ను ఆదేశించారు.ప్రజా ప్రతినిదులు తోపాటు,బారా షహీద్ దర్గా కమిటీ సభ్యులుచెప్పిన విధంగా అధికా రులు నడుచుకోవాలి.దేవాదాయ శాఖామంత్రి ఆనంరామనారాయణ రెడ్డిమాట్లాడుతూ రొట్టెల పండుగ సందర్భంగా స్వర్ణాల చెరువు తో పాటు జిల్లా అంతా భక్తులు వచ్చే అవకాశం వుంది కాబట్టి అన్ని దేవాలయాలు, దర్గాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగు నీరు ఏర్పాటు చేయాలని, సానిటేషన్ అమలు చేయాలని అధికారులకు సూచించారుబారా షాహిద్ దర్గా వద్ద ఆగిపోయినఅభివృద్ధి పనులు పూర్తి చేస్తామనిరొట్టెల పండుగ అనేది జిల్లా లో జరిగే గొప్ప పండుగ అని ఈ సందర్భంగా జిల్లాలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు కు సెలవులు రద్దు చేయాలని,ఎవరైనా సెలవు లో వుంటే వాళ్ళను కూడా విధుల్లోకి వచ్చేలా చేయాలని అధికారులను కోరారు.మున్సిపల్ శాఖ బారా షాహిద్ దర్గా వద్ద హైజనిక్ గా వుండేలా చేయాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి నారాయణకు, ప్రభుత్వా నికి మంచి పేరు వచ్చేలా చూడాలి అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌పొంగూరు నారాయణ మాట్లాడుతూజులై 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బారా షహీద్ దర్గాల రొట్టెల పండుగ నిర్వహణ, ఏర్పా ట్లపై...నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా ఆవ రణలో... సందర్భంగా రొట్టెల పండుగకు చేపట్ట నున్న ఏర్పాట్లను ప్రజాప్రతినిధులకు కమిషనర్ వికాస్ మర్మత్, ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ వివరించారు. ముందుగా... బారాషహీద్ దర్గాలో ఏర్పాట్లు, ఘాట్ ను కమిషనర్, ఎస్పీలతో పరిశీలిం చారు. ఈ సారి జరిగే రొట్టెల

2

మాదకద్రవ్యాలు బతికుండగానే సమాధిచేస్తాయి:అడిషనల్ యస్పి సౌజన్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జూన్ 26నఅంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెల్లూరు టౌన్ సబ్ డివిజన్, సేబ్ పోలీసు అధికారులు, మహిళా పోలీసులచేఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద ర్యాలీని అడిషనల్ యస్పి ప్రారంభించగా,కెవిఆర్ పెట్రోల్ బంక్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు, తిరిగి పోలీసు గ్రౌండ్‌కు ప్లకార్డులతో అవగాహనర్యాలీనునిర్వహించారు. విచ్చల విడి తనానికి అలవాడు పడి మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న యువతమేల్కొని వారి జీవితాలను చక్క దిద్దికోకపోతే అదే మాదకద్రవ్యాలకు బలైపోతారని,మత్తు వదలక పోతేబ్రతుకులు నాశనం అవుతాయి. ఎట్టిపరి స్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని ప్రజలకు, యువతకు సూచనలు రాష్ట్ర డిజిపిఆదేశాల మేరకునెల్లూరు జిల్లాయస్పిఅధ్వర్యంలో జిల్లా అంతట మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలను ప్రజలలో, యువతను చైత్యన్యం పరిచేవిదంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. మాదకద్రవ్యాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని కోట్లు గడిద్దామని ఎవరైనాభ్రమపడి అమాయక యువకులు, విద్యా ర్థులను ప్రలోభపెడితే కఠినచర్యలుఉంటాయని హెచ్చ రించారు. డ్రగ్స్ ప్రధానంగా

2

కమిషనర్ ఎదుట ఉప్పు రైతుల నిరసన

విశాలాంధ్ర-ముత్తుకూరు : సాల్ట్ కమిషనర్ ప్రేరణ జోషి సకాలంలో రాకపోవడంతో ఉప రైతులు నిరసన తెలిపారు. కృష్ణపట్నం సాల్ట్ ఫ్యాక్టరీ పరిధిలోని సుమా రు 700 ఎకరాలకు చెందిన పరిహారం ఇప్పు రైతులకు నేటికీ అందలేదు. ఈ భూములను ప్రభుత్వం నష్టం పట్నం పోర్టుకు అప్పగించేందుకై 2006 నుండి చర్యలు చేపట్టింది. రెండువేల ఏడు నుండి కృష్ణపట్నం పోర్ట్ లో ఎగుమతులు దిగుమతులు కార్యక్రమం దీంతో పోర్టులో జరుగుతున్న బొగ్గు, ఐరన్ ఓర్ కారణంగా గాలి ద్వారా బొగ్గు ఐరన్ ఓర్ వచ్చి రైతులు ఉప్పు పంటలపై పడి ఉగ్గు పూర్తిగా నల్లగా మారిపోవడంతో ఆ ఉప్పు కొనే వారు లేక రైతులు దీంతో2016 నుండి ఈ భూములలో ఉప్పు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. అయితే ఆ భూములకు పరిహారం చెల్లించా లంటూ రైతులు నాటి నుండి నేటి వరకు అటు సాల్టు ఫ్యాక్టరీ కమిషనర్ చుట్టూ, ఇటు జిల్లా అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు తప్ప నేటికీ వారి భూములకు పరిహారం అందలేదు. అటు ఉప్పు ఉత్పత్తి నిలిచిపోవడం, భూములకు పరిహారం కూడా రాకపోవడంతో రైతులు నిరాశతో విసిగిపోతున్నారు. గతంలో జిల్లా కలెక్టర్గా పనిచేసిన జానకి కలెక్టర్ రైతుల భూములకు ఎకరాకు 15 లక్షలు వంతెన పరిహారం అందజేయాలని కృష్ణపట్నం పోర్టు అధికారులు ఆదే శించారు. అయితే ఆమె బదిలీపై వెళ్లిపోవడంతో రైతు లకు పరిహారం ఇవ్వడంలో జాప్యం జరుగుతుంది. బుధవారం సాల్ట్ కమిషనర్ సాల్టు ఫ్యాక్టరీ కార్యాల యానికి వస్తున్నారని తెలియడంతో రైతులు తమ గోడును విన్నవించుకుంది సాల్ట్ ఫ్యాక్టరీ కార్యాలయం వద్దకు పూలమాలలతో, బొకేలతో, శాలువాలతో చేరు కున్నారు. అయితే మధ్యాహ్నం 12 గంటలకు గోపాల పురం ఫ్యాక్టరీ వద్దకు వస్తారని రైతులకు సమాచారం అందింది. అయితే రైతులు 11 గంటల నుండి అక్కడకు చేరు

2

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కిలారి మృతి

మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిల నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా టిడిపి ముఖ్య నేతమాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు మంగళవారంఅర్ధరాత్రిరాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆయన సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశారు. సాయంత్రం వరకుఎంతోచలాకీగాతెలుగుదేశం పార్టీ లో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన.రాత్రి గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆయన మృతితోబివి నగర్లో విషాదఛాయలు నెలకొన్నాయి. బీవీనగర్ సాయి బాబా మందిరం చైర్మన్గా కిలారి వెంకటస్వామి నాయుడు వ్యవహరిస్తున్నారు. కిలారి వెంకటస్వామి నాయుడు గతంలో నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్లో సభ్యులుగా ఉన్నారు. అదే విధంగా ఆయన జిల్లా తెలుగుదేశం పార్టీలోకి క్రియాశీలకంగా పనిచేశారు కొంతకాలం నగర పార్టీ అధ్యక్షుడిగా కూడా కిలారి పనిచేశారు కిలారి భార్య కిలారి వనజాక్షి కూడా మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేశారు.

కిలారిమృతి పార్టీకి తీరనిలోటు - మంత్రినారాయణ

పార్టీసీనియర్నాయకుడు,మాజీగ్రంథాలయచైర్మన్కిలారివె ంకటస్వామినాయుడు అకాల మరణం చెందారు. కిలారి ఆకస్మిక మరణంపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరం బీవీనగర్‌లోని కిలారి నివాసానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా నాయుడు, డిప్యూటీ మేయర్ రూపుకుమార్

2

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కిలారి మృతి

(మొదటి పేజీ తరువాయి)

యాదవ్, టీడీపీ నేతలతో కలిసి మంత్రి నారాయణ చేరుకున్నారు. కిలారి పార్థివ దేహానికి మంత్రి నారాయణ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు కిలారివెంకటస్వామినాయుడు అకాల మరణం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలో ముఖ్య నాయకుల్లో ఆయన ఒకరన్నారు. 2014 నుంచి 2019 టీడీపీ ప్రభుత్వంలో ఆయన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పని చేశారని. గ్రంథాలయాల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించేవారని గుర్తు చేశారు. ఆయన మృతి తమ పార్టీకి పూడ్చలేని లోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు.

కిలారివెంకటస్వామినాయుడుమృతిబాధాకరం - వేమిరెడ్డి దంపతులు

తెలుగుదేశంపార్టీ సీనియర్నాయకుడు, గ్రంథాలయ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడుమృతిపార్టీకితీరనిలోటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆయన మృతి కలచి వేసిందన్నారు.వెంకటస్వామి నాయుడుఆకస్మిక మరణంపై వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరులో కరుడుగట్టిన టీడీపీ నాయకుల్లో ఆయన ఒకరని, పార్టీ అభ్యున్నతికి కష్టపడి పనిచేశారని అన్నారు.గ్రంథాలయ చైర్మన్ గా గ్రంథాలయాల అభివృద్ధి కోసం శ్రమించారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కిలారి పార్థివ దేహానికి ఆనం నివాళి

సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థమాజీ చైర్మన్ కిలారివెంకటస్వామి నాయుడు గుండెపోటుతో మరణించడం పట్ల రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పార్టీలోసుదీర్ఘకాలంగాక్రియాశీలకంగా పని చేసిన కిలారి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, తనకు అత్యంత సన్నిహితుడైన మంచి మిత్రుడిని కోల్పోవడం తనను కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కిలారి వెంకట స్వామి నాయుడు మంత్రి ఆనం కుటుంబానికి అత్యంత ఆప్తుడు.ఎక్కువ కాలంఆనం కుటుంబం వెన్నంటే ఉండి రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. తన శ్రేయోభిలాషి, మంచి మిత్రుడు, గొప్ప వ్యక్తిత్వం గల కిలారి వెంకటస్వామి నాయుడు మృతిపట్ల మంత్రి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహానికి నివాళిఅర్పించారు.కిలారికుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటా మని, కిలారికుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నా బాల్య మిత్రుడానువ్వు లేవనే నిజాన్ని తట్టుకోలేకపోతున్నా - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

కిలారి వెంకటస్వామి నాయుడునా బాల్య మిత్రుడానువ్వులేవనే నిజాన్నితట్టుకోలేకపోతున్నా గతరాత్రి నీతో మాట్లాడిన మాటలు నామది నుంచి వెళ్లక ముందేనువ్వు లేవనే బాధ నాగుండెల్ని పిండేస్తుంది. పంటిబిగువున కన్నీటినిపెట్టుకుని నీకు అశ్రునివాళి అర్పిస్తున్నా. మీకుటుంబ సభ్యు లకు మనోధైర్యం ఇవ్వాలని నీకు శాశ్వత పుణ్య లోకాలు కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు.

ఉప్పు రైతుల నిరసన

(మొదటి పేజీ తరువాయి)

కున్నారు. సాల్ట్ కమిషనర్ నేరుగా పోర్టుకు వెళ్లి అక్కడే భోజనం కూడా చేస్తూ అక్కడే ఉండిపోయారు. దీంతో మధ్యాహ్నం 3:30 గంటల వరకు వేచి చూసిన రైతులు అప్పటికి ఆమె రాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆందోళన చెందిన రైతులు కమిషనర్ కోసం తాము మధ్యాహ్నం భోజనం సైతం లేకుండా నిరీక్షణ చేశామని అయితే ఆమె నేరుగా పోర్టుకు వెళ్లడం ఏమిటని మీడియా ముందు ప్రశ్నించారు. రైతులంటే అధికారులకు, నాయకులకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాల్ట్ కమిషనర్ రాకపోవడంతో ఆవేదన చెందిన రైతులు తెచ్చిన శాలువాలను, పూలమాలలను, బో గ్లేలను కుర్చీకి వేసి అలాగే తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆ కుర్చీకి ఇచ్చి అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఉప్పు రైతు నాయకులు పగడాల సతీష్, ఏ కొల్లు కోదండరామయ్య, ఈదురు రామ్ ప్రదీప్ రెడ్డి, వాడ శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మణ బాబు, రంగారెడ్డి, మధుసూదన్, పూసల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సమాధిచేస్తాయి:అడిషనల్ యస్పి సౌజన్య

(మొదటి పేజీ తరువాయి)

నేరుగా మెదడుపైన, కేంద్ర నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపు తాయని, వీటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపు తాయని వివరించారు. కారణమవు తాయని, రోగనిరోధక వ్యవస్థ, జీర్ణ వ్యవస్థలు బాగా దెబ్బతినిచివరకుఅకాలమరణాలకు కూడా కారణం అవుతాయని తెలియజేశారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్ , ఊపిరి తిత్తుల పని తీరు మందగించి ప్రాణాపాయ స్థితికి తీసుకెళ్తాయని సూచించారు. రక్తనాళాలుకుంచించుకుపోవడం, రక్తప్రసరణకుఆటంకాలుఏర్పడటం, జ్ఞాపకశక్తి క్షీణించడం, ఏకాగ్రత లోపించడం, పక్షవాతం రావడం, తదితరదుష్పరిణాలు తలెత్తి జీవితమే నాశన మయ్యే ప్రమాదముంటుందని సూచించారు.అనంతరం %ాజ% బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయిం చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి సౌజన్య, అడిషనల్ ప్రసాద్, అడిషనల్ ఎస్పి శ్రీనివాస రావు,టౌన్ డిఎస్పి టౌన్ ఇన్స్పెక్టర్స్, కళాశాలవిద్యార్థులు, మహిళా పోలీసులు, ఇతర పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

పల్లం రెడ్డిని కలిసిన బ్రహ్మదేవుని టిడిపి నేతలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండల టీడీపీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డిని పంటపాలెం లోని తన నివాసంలో బ్రహ్మదేవునికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి బుధవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవం టిడిపి నాయకులు దాసరి శివప్రసాద్, అలిముత్తు, మైపాటి బ్రి, షబ్బీర్, బాల రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. పనవరెడ్డిని శాలువా కప్పి పూలమాలవేసి సన్మానం చేశారు.

రొట్టెలు పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

పండుగకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉందని...వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని నారాయణ సూచించారు. అదే విధంగా దర్గా మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి... ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసుబందోబస్తుఏర్పాటు చేయాల న్నారు. మత సామరస్యానికి ప్రతీక నెల్లూరు రొట్టెల పండుగ అన్నారు. రొట్టెల పండుగ కు సుమారు 400 ఏళ్ల ఘన చరిత్ర ఉందని చెప్పారు. త్వరలో జరగనున్న రొట్టెల పండుగ కుపారిశు ధ్యం,తాగునీరు, పార్కింగ్, ఫైర్ ఏర్పాట్లలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రధానంగా దర్గాకు టెండర్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని దర్గా అభివృద్ధికి ఇచ్చేలా ఆర్థిక శాఖ అధికారులతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బారాషహీద్ దర్గా రొట్టెల పండుగని అత్యంత వైభవంగా నిర్వహించామని గుర్తు చేశారు. పండుగ జరిగే మూడు నాలుగురోజుల్లోదర్గా పరిసరాలన్నీ శుభ్రంగాఉంచేలాచర్యలుచేపట్టామన్నారు. ఎక్కడ కూడా చిన్న కాగితం ముక్కకూడాలేకుండాచేశామన్నారు. 2014 లో రొట్టెల పండుగకినాలుగు లక్షలమందిభక్తులువిచ్చేసే వారని...2019కి సుమారు 20 లక్షల మందికి పైగాభక్తులు రావడంజరిగిందనిఇందుకు కారణంగా దర్గాలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులేనని చెప్పారు. గత చంద్రబాబు హయాంలో రూ. 20 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ఖజానా లేదనప్పటికీ బారాషహీద్ దర్గాలో అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా కంట్రోల్ రూమ్ లు, భక్తులు నమాజ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ప్రజలతోపాటు అధికారులు అందరం రొట్టెల పండుగను దిగ్వి జయంగా పూర్తి చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో , ఎస్పీఆరీఫ్ హఫీజ్, కమిషనర్ వికాస్ మర్మత్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేత, నగరాధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, కోటంరెడ్డిగిరిధర్‌రెడ్డి,నందిమండలం భానుశ్రీ, రాజానాయుడు,ముస్లిం మతపెద్దలు,జిల్లాయంత్రంగం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి సి జనార్ధన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ని.. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని బుధవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు మాట్లాడుతూ మంచి మెజార్టీతో కందుకూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురువేసినందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు

కమనీయం వెంగ మాంబ గురవయ్య దంపతుల కళ్యాణం

విశాలాంధ్ర- ఉదయ గిరి :దుత్తలూరు మం డలం నర్రవాడ లో వెలసియున్న శ్రీ వెంగ మాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాల సంద ర్భంగా నాలుగవ రోజు శ్రీ వెంగమాంబ గురవయ్య స్వామివారి కళ్యాణం కమనీయంగా సాగింది. శ్రీ వెంగమాంబ కళ్యాణానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కాకర్ల సునీల్ కాకర్ల సురేఖ దంపతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేశారు. గణపతి పూజ అనంతరం కంకణ ధారణ కన్నుల విందుగా జరిగింది. మాంగల్యం తంతున మీనా అంటూ మాంగల్య ధారణ జరిపించారు. మాల మార్పిడి కనుల విందు చేసింది. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ఆలయ ప్రధాన అర్చకులు భద్రయ్య పాలకమండలి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వెంగమాంబ గురవయ్య స్వాములను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అత్యంత వైభవంగా జరిగిన ఈ కళ్యాణం లో ఆలయ ధర్మకర్త తుమ్మల వెంకట సురేష్ బాబు ధర్మకర్త మండలి పచ్చవ కరుణాకర్ నాయుడు పచ్చవ వెంకయ్య పచ్చవ వెంకటే శ్వర్లు వేమూరి మునలయ్య మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి దంపతులు కాకర్ల సుబ్బానాయుడు మస్తానమ్మ దంపతులు కాకర్ల వెంకట్ రుక్మిణి దంపతులు మాలెపాటి చైతన్య పద్మజ దంపతులు కార్యనిర్వహణ అధికారి ఉషా శ్రీ వేమూరి పచ్చవ వంశస్థులు భక్తజనులు తదితరులు ఉన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: జడ్జి పూర్ణిమ దేవి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అంతర్జాతీయ డ్రగ్స్ అబ్యూజ్ దే సందర్భంగా కందుకూరు న్యాయవాదుల ఆధ్వర్యంలో పట్టణంలోని బి ఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ లో బుధవారం విద్యార్థులకి అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి పూర్ణిమ దేవి పాల్గొని విద్యార్థులకి డ్రగ్స్,మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలను,వాటికి అలవాటు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు.

ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్‌గా రాహుల్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నెల్లూరు జిల్లా కన్వీనర్ గా తనను, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ శేఖర్ నియమించినట్లు బుధ వారం కర్లపూడి రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. తన పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పి చెప్పినటువంటి రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న టువంటి రోజుల్లో విద్యార్థి సమస్యల కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. ప్రపంచలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం తమదిగా భావిస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై ఇంద్రసేనారెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి: మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని స్థాని క ఎస్సై కర్నాటి ఇంద్ర సేనారెడ్డి యువతకు పిలుపునిచ్చారు బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సందర్భంగా స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆల్తూరు రామిరెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ బస్టాండ్ సెంటర్ లో విద్యార్థులు మానవహారంగా నిలిచి మాదకద్రవ్యాలకు మద్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ఎస్సై ఇంద్రసేనారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ ఫలితాల్లో మెడికల్ అకాడమీ విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : బుధవారం వెలు వడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీ క్షల ఫలితాలలో... కందు కూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారు.జూనియర్ ఇంటర్ ఎంపీసీ భాగంలో 470కి 466 మార్కులతో సిహెచ్.అభిరామ్ స్టేట్ ర్యాంకు తో పాటు టౌన్ టాప్ మార్క్ సాధించాడు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగం 440 కి 432 మార్కులతో అఫ్రీన్ తబసుమ్ స్టేట్ ర్యాంకు సాధించింది.460కుపైగా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు సాధించారు. బైపిసి లో 420కు పైగా అత్య ధిక సంఖ్యలో విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధిం చారు. బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,తదితరులు అభినందించారు.

మంత్రి ఆనంని కలిసిన విఎస్‌యు ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉప కులపతి జిఎం సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని సంతపేటలోక్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన విసి, రిజిస్ట్రార్ మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోర్సుల వివరాలు, యూనివర్సిటీ ప్రగతి, అభివృద్ధి పనులు తదితర అంశాలను వైస్ ఛాన్సర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డిమంత్రిక వివరించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, అధ్యాపకులు, సిబ్బంది అందరూ సమష్టిగా పనిచేసి విక్రమ సింహపురి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

చిన్నారి వైద్య ఖర్చులకు రూ.31, 000 సహాయం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని పోతురాజు మిట్టకు చెందిన చిన్నారి షేక్ ఆర్మన్ లివర్ ఇన్ఫెక్షన్‌కు గురై విజయవాడ రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే... మానవత్వంతో ఆలోచించిన ది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల మాధవరావు, సెక్రటరీ గోపి, ట్రెజరర్ బి. ప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారి ఆర్మన్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.31,000 ఆర్థిక సహాయం అందజేశారు. సహాయం చేసిన ది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ వారికి ఆర్మాన్ తల్లి,దండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు.

మహావిష్ణువు, అయ్యప్ప ఆలయం వద్ద అన్నదానం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీఅయ్య ప్ప స్వామి ఆలయంలో బుధవారం వేంకటేశ్వర్ల స్వామి దీక్ష గోవింద మాలధరించి దీక్షలో వున్న మల్లమ్మ గుంటకు చెందిన తుమాటి అంకరా వు స్వామి ఇరుముడి తో కాలినడక న తిరుమల తిరుపతి కి బయలు దెరనున్న సందర్భంగా శ్రీమహావిష్ణు వుకు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి హెూ మం తో ఇరుముడి కార్య క్రమం నిర్వహించి మధ్యాహ్నం దెవాలయ ప్రాంగణం నందు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అన్ని ప్రసాదం స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

నైపుణ్యం కలిగిన యోగ శిక్షకుల అవసరం ముఖ్యం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : యోగగొప్పతనాన్ని ప్రపంచం గుర్తించిన నేపథ్యంలో నైపుణ్యం ఉన్న యోగ శిక్షకులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో యోగను ఆరోగ్యంకోసమే కాకుండా, జీవనోపాధి కోసం కూడాయువత నేర్చుకోవచ్చని వక్తలుఅభిప్రాయ పడ్డారు. జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవంజూన్ 26న మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాలను పురస్కరించుకుని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వ ర్యంలో నెల్లూరులోని ఇతాకా ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా వారంరోజుల పాటు యోగ వారోత్స వాలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యా ర్థులకు యోగలో మెలకువలను బోధించారు. ఈ వారోత్సవాల ముగింపు సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా జిల్లా కారాగారాల డిప్యూటీ సూపరింటెంట్ ఎస్. వెంకటేశ్వర రావు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి, నెల్లూరు జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి వెల్లంకి సురేశ్, భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, పతంజలి కేంద్ర జిల్లా ఇంచార్జ్ బి. విజయకుమార్ రెడ్డి, జిల్లా లోక్ అదాలత్ మెంబర్ మాల కొండారెడ్డి తదితరులు విచ్చేశారు. యోగలో శిక్షణతో పాటు మాదక ద్రవ్యాలపట్లవిద్యార్థులు, యువత అప్రమ త్తంగా ఉండాలని వక్తలు సూచించారు. సమాజంలో చాలా విషయాలు ముందుగా పిల్లలకే తెలుస్తుంటాయన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు ఏ విషయాన్ని దాచకుండా తమ తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో పంచుకోవటంవల్ల అనేక సమస్యలు పరిష్కార అవుతాయని వారు పేర్కొన్నారు. రోడ్ల మీద, ఇళ్ళ దగ్గర, మిత్రులుఇలా ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయినట్లు కనిపిస్తే వెంటే పెద్దల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమాజం బాగు కోసం తమ వంతుపాత్రపోషించాలనివిద్యార్థులకు సూచిం చారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ యోగ శిక్షకురాలు పద్మావతి వద్ద శిక్షణ పొందిన విద్యా ర్థులు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించినయోగవిన్యాసాలువిశేషంగా ఆకట్టుకున్నాయి. వారంరోజులపాటు ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్ లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని వక్తలు అభి ప్రాయపడ్డారు. స్వీయ, సమాజ ఉన్నతి కోసం యోగ అనే అంశాన్ని ఆధా రంగా చేసుకుని ప్రతి విద్యార్థి సమాజం కోసం పాటు పడాలని పేర్కొన్నారు. కార్యక్రమ అనంతరంచక్కనిప్రతిభచూపినవిద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యోగ దినో త్సవం రోజున భారతదేశ రూపంలోమానవ హారంగా యోగ చేసినవిద్యార్థుల ప్రతిభనుముఖ్య అతిథులు ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇతాకా ఇంటర్నేషనల్ స్కూల్ జిఎంసంగం జీవన్, ప్రిన్సిపల్ రవి కుమ్మమూరు సహబోధన, బోధనేతర సిబ్బంది నైపుణ్యంకలిగిన యోగశిక్షకుల అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమ అనంతరంచక్కనిప్రతిభ చూపినవిద్యార్థు లకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా యోగ దినోత్సవం రోజున భారతదేశ రూపంలో మానవ హారంగా యోగ చేసిన విద్యార్థుల ప్రతిభను ముఖ్యఅతిథులు ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇతాకా ఇంటర్నేషనల్ స్కూల్ జిఎం సంగంజీవన్, ప్రిన్సిపల్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో

డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ సాకార సదస్సు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కందుకూరు డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, పట్టణ సీఐ నఫీజ్ భాష, పట్టణ రూరల్ ఎస్సైలు ఆనంద్ భాస్కర్, నరేష్ తదితరులు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ సాకారం లక్ష్యంగా యువతకు బుధవారం అవగహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత జీవితాలు దుర్భరంగా మారడంతో పాటు విధ్వంసానికి గురవుతున్నాయి. అందువల్ల, మన యువతలో దీని గురించి అవగాహన పెంచడం మరియు వారు దానికి లొంగిపోకుండా నిరోధించడం చాలా ముఖ్యం అని కందుకూరు డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 26 న జరుపుకుంటారని అయన తెలిపారు. ఇలాంటి వ్యసనాలకు లోను కాకుండా, యువత వారి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్, లోన్ ఆప్స్ వంటి వ్యసనాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కొరకు పోలీస్ శాఖ వారికి సహాయ సహకారాలను తమ కర్తవ్యంగా భావించి అందిస్తామన్నారు. కందుకూరు పోలీసు శాఖ వారు సమయాన్ని వెచ్చించి యువత భవిష్యత్తు కోసం ఇలాంటి సదస్సులను నిర్వహించడం హర్షనీయమన్నారు. పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రగ్స్ వాడకం ద్వారా ఆర్థిక, ఆరోగ్య సమస్యలు చుట్టు ముట్టే ప్రమాదం ఉందని కందుకూరు పట్టణ సీఐ నఫిజ్ భాష అన్నారు. డ్రగ్స్ బారిన పడిన యువత వారి ఆర్థిక అవసరాల కోసం నేరాలకు సైతం తెగించడం ఆందోళనకరణమన్నారు. ముఖ్యంగా డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ కలను సాకారం చేయడంలో యువత పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. డ్రగ్స్ వినియోగించే వారి వివరాలను పోలీసు శాఖకు చేర వేసి డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఉలవపాడు ఎస్సై మాజీ రెడ్డి సదస్సులో మాట్లాడుతూ యువత డ్రగ్స్ ద్వారా వచ్చే పర్యవసనాలను అందరికీ చేరవేయాలి అన్నారు. డ్రగ్స్ వాడకం వినియోగం ఐపిసి సెక్షన్ 27 ప్రకారం చట్టరీత్యా శిక్షార్హులు అనే విషయాన్ని యువత గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పోలీసు శాఖ వారి తోపాటు కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, అకడమిక్ ఇంచార్జ్ మీరావలి, కళాశాల అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థులకు

మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర -రాపూరు : యాంటీ డ్రగ్స్ డే కార్యక్రమములో బాగంగా రాపూరులోని సివికే గవర్నమెంట్ జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, సబ్ ఇన్స్పెక్టర్ మాల్రా ద్రి,ఎఎస్ఐ వెంకటేశ్వరావు,ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు డాక్టర్ హరీష్, డాక్టర్ గౌతమ్ లు,అధ్యాపకులు పాల్గోన్న కార్యక్రమంలో కళాశాల విద్యార్దులకు మాదకద్రవ్యాలు వలన జరిగే అనార్ధాలు,అరోగ్య క్షిణిత యువత జీవితాలు,భవిష్యత్తుకు ప్ర మాదంగా మారె మాదకద్రవ్యాలను అరికడతం,భవిష్యత్తును బంగారు మాయం చేసుకోవందని విద్యార్థిని విద్యార్థులు ప్రిన్స్ పాల్ తెలియజెసారు. సర్కిల్ ఇన్స్ పెక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతు. యువత ప్రలోభాలకు లోను కాకుండా, మాదకద్రవ్యాలు ఎవరైన అమ్ముతున్నా,ఎవరైనా కోన్న పోలీసులకు తెలియజెయా లని మీ భవిష్యత్తును ఉజ్వల భవి ష్యత్తు చెసుకోవడం మీ చెతులోనె వున్నదని తెలియజెసారు.

పలు వురు మాదకద్రవ్యాలు వలన జరిగె అనర్ధాల గురించి,విద్యార్ధులకు అవగా హన కల్పించారు. అనంతరం సర్కిల్ ఇన్స్ పెక్టర్ సుబ్రమణ్యం ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకట నాయక్,అధ్యాపకులతో సిబ్బంది తో సన్మానిం చారు. రాపూరు పుర వీధుల్లో కళాశాలప్రిన్సిపల్,సిబ్బంది, సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రి, ఎఎస్ఐ వెంకటేశ్వరావు,సిబ్బంది, డాక్టర్ లు,డాక్టర్ హరీష్,డాక్టర్ గౌతమ్,సిబ్బంది,మరియు విద్యార్ధు లు" డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.

దళిత పక్షపాతి సోమిరెడ్డి: మనుబోలు మండల టిడిపి నేతలు

విశాలాంధ్ర:- మనుబోలు: దళితుల పక్ష పాతి సోమిరెడ్డి అని మనుబోలు మండల టిడిపి నాయకుల పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన మనుబోలు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎందరో దళితులకు అండగా నిలిచారని అన్నారు. ఇటీవల షిఫ్ట్ ఆపరేటర్ భానుచందర్ కు ఉద్యోగంలో చేర్చిన ఘనత సోమిరెడ్డిదేనన్నారు. అదే విధంగా కావలి ఉదయగిరి లో దళితుల సమస్యలపై స్పందించి ఢిల్లీ వరకు వెళ్లి పోరాడి వారికి న్యాయం చేసింది సోమిరెడ్డి కాదా అని ప్రశ్నించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అదేవిధంగా తెలుగు దేశం పార్టీ దళితులకు న్యాయం చేసే పార్టీ అని ద్రోహం చేసే పార్టీ కాదని వైసిపి నాయకులు గుర్తించాలని సూచించారు. విధ్వంసాలు విద్వేషాలను రెచ్చగొట్టే తత్వం సోమిరెడ్డి ది కాదని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రజాదరణ పొందడంతో ఓర్వలేకనే ఆయనపై విమర్శలు గుప్పిస్తున్నారని ఎద్దేవా చేశారు .తెలుగుదేశం పార్టీ దళితులకు అండగా నిలుస్తుందన్నారు. ఇందులో భాగంగా పిడూరు పాలెం, లక్ష్మీనరసాపురం గ్రామాల్లో తెలుగుదేశం కి ఓటు వేసిందని పింఛన్ తీసేసారని తాను కోర్టుకు వెళ్లి పింఛన్ ఇప్పించానని మండల కన్వీనర్ పేర్కొన్నారు. సైదాపురం ఓటర్ అయినా వీరంపల్లి సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ భానుచందర్ కోసం స్వచ్ఛందంగా కింద కూర్చుని ధర్నా చేసిన వ్యక్తి సోమిరెడ్డి అని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని సూచించారు. ఎవరికైనా సాయం చేసే గుణం తప్ప అన్యాయం చేసే గుణం సోమిరెడ్డికి లేదని, ఆయన పైన విమర్శలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. అక్కంపేటలో పింఛన్ల పై విచారణ జరపాలని టిడిపి నాయకులు జిల్లా అధికారులకు విన్నవిస్తే దీనిపై గుర్తు తెలియని అనవసర రాద్ధాంతం మానుకోక పోతే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణయ్య, వెందోటి భాస్కర్ రెడ్డి,కృష్ణమ నాయుడు, లక్ష్మయ్య, ఎల్ ఎన్ పురం సర్పంచ్ సునీల్, సూరిశెట్టి నాగేశ్వరరావు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ యాంటీ డ్రగ్ డే ర్యాలీ

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నేషనల్ యాంటీ డ్రగ్ డే ర్యాలీ10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్ గణేష్గోడంగవే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నేషనల్ యాంటీ డ్రగ్ డే ర్యాలీ ని కాలేజీ నుండి విద్యానగర్ గాంధీ విగ్రహం వరకు 200 మంది విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు అంటే ఏమిటి? వాటివలన వ్యక్తులకు,సమాజానికి ఎటువంటి హాని కలుగుతుంది, ర్యాలీ నందు పలుక వలసిన స్లొగన్ లను సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున్న రెడ్డి తెలిపారు. విద్యార్థులు ర్యాలీనే కాకుండా విద్యానగర్ పరిధిలో పరిసర ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమములో సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున్ రెడ్డి, సెకండ్ ఆఫీసర్లు గుండాల నరేంద్ర బాబు, సి. వి.నాగరాజు, థర్డ్ ఆఫీసర్లు పెంచలయ్య, మస్తానయ్య, టి.కొండారెడ్డి, లక్ష్మీనారా యణ, గోవిందు, కేర్ టేకర్ ఆఫీసర్ పి. సుస్మిత, ఎన్ సి సి పి. ఐ స్టాఫ్ అరుణ్ కుమార్, సూరజ్ భగేల్, శివ ప్రసాద్, వెంకటేష్ రాథోడ్,రంజన్, బాదల్,వైకుంఠం, సుధాకర్ రావు,సూపరిటెం డెంట్ ముకుంద సాగర్, క్యాంపు ఆఫీస్ సిబ్బంది షెహనాజ్, విజయ్, సుజాత , కళాశాలఅసిస్టెంట్ పీడీలు కే శోభారాణి, పి.రాముూకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిని రక్షించుకుందాం

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బడిని రక్షించుకుందాం పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం' అనే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కౌన్సిలర్ కె. చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పడిన రక్షించుకుందాం పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం అనే కరపత్రాలను ఉపాధ్యాయులకు అందజేశారు ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మీనిగా ఫణిరాజు మాట్లాడుతూ బడి అంటే చుట్టూ ఉన్న సమాజం అని,అమ్మ ప్రేమ నాన్న భరోసా కలగలిసిన ఆటపాటల చదువుల ఒడి ప్రభుత్వ బడి అని తెలిపారు.ప్రభుత్వ బడిలో నైతిక విలువలు, చదువు,సంస్కారం, దేశభక్తి,సమానత్వ భావనలు ఏర్పడేలా విద్యాబుద్ధులు నేర్పించబడతాయని అన్నారు అటువంటి బడిని ఉపాధ్యాయులు కాపాడుకొని సమాజాభివృద్ధికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, ప్రభుత్వ బడిలోని సౌకర్యాలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ఊరి బడిని ఉన్నతమైన స్థితికి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నే చదువుతోపాటు కష్టసుఖాల్లో తోడుండే గుణము,మంచి మిత్రులను పొందడం, నీతిగా నిజాయితీగా మోసం చేయకుండా గౌరవంగా ఎలా బ్రతకాలనే నేర్పరితనం అబ్బుతాయని,ధనిక,పేద, కుల,మత భేదాలు లేని బడి ప్రభుత్వ బడి అని వారు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ బడిలో చదివే తల్లిదండ్రులందరికి నమ్మకం,విశ్వాసం కలిగించేలా బడిని తీర్చిదిద్దడంలో నిమగ్నం కావాలని విద్యార్థులు తెలుగు,ఇంగ్లీష్ రెండు భాషల్లో చదవడం రాయడం మాట్లాడడం నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కౌన్సిలర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం లోనే కాక ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలోనూ,సామాజిక సేవా దృక్పథం లోను, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణలో ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు దుర్గా ప్రసాద్, రామకృష్ణ, పద్మనాభరెడ్డి, చెన్నకృష్ణయ, ఖాదర్ భాష, రవి, సారథి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు పెద్దపాడు ప్రజల ఘన స్వాగతం

విశాలాంధ్ర -కలిగిరి : ఉదయగిరి శాసనసభ్యులుగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా కలిగిరి మండలం పెద్దపాడు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు పెద్దపాడు నాయకులు కార్యకర్తలు అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. తెలుగుదేశం పార్టీ తరఫున ఉదయగిరి నియోజకవర్గం లో గెలిచిన కాకర్ల సురేష్ ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గానికి మంగళవారం బయలుదేరిన కాకర్ల సురేష్ కు కలిగిరి మండలంలోని పెద్దపాడు గ్రామం సెంటర్ వద్ద నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలతో శాలువాలతో సత్కరించి బాణసంచాలు కాల్చి తన అభిమానాన్ని చాటు కున్నారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. అనంతరం పోలంపాడు అరుంధతి వాడ, పోలంపాడు గ్రామం అభిమానులు కాకర్ల సురేష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరంమండల కేంద్రమైన కలిగిరి లో టిడిపి నాయ కులతో టిడిపి కార్యకర్తలతో అభిమానులతో కలిగిరి కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మీ అభిమానం వేలకట్టలేనిది నాకు ఇంతటి గౌరవాన్ని, అందించిన ఈ 5 సంవత్సరాలు సేవ చేసుకునే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మన ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బిజ్జం కృష్ణారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి బివి రామారావు,మాజీ మండల అధ్యక్షుడు బాసం నరసింహనాయుడు, మరియు 8 మండలాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, కలిగిరి మండలం కి సంబంధించిన తెలుగుదేశం పార్టీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడనూతలలో తాగునీటిసాంద్రత పరీక్షలు

విశాలాంధ్ర-బిట్రగుంట: దేశ వ్యాప్తంగా మూడునెలలపాటు నిర్వహించే జాతీయడయేరియా నివారణ కార్యక్రమంలోభాగంగా బుధవారం బోగోలుమండలం కడ నూతలలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణనీటిసరఫరా వనరులైన తాగునీటిబావులలో అల్లిమడుగు పంచాయతీ కమ్యూనిటీఆరోగ్య అధికారి వినోద్ ఖన్నా నీటి సాంద్రతపరీక్షలు నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ద్వారా, కలుషిత నీరు, నీటిలోని క్లోరిన్ శాతాన్ని పరీక్షించి ఆన్లైన్ ద్వారా జిల్లాఅధికారులకు నివేదికలు పంపుతామన్నారు.నీటి సాంద్రతనుబట్టి అవసరమైన నివారణచర్యలను ఆయా సచివాలయ ఆరోగ్యసిబ్బంది ద్వారా జిల్లాఅధికారులు చేపడతారన్నారు. పై కార్యక్రమంలో మహిళశిశుసంక్షేమశాఖ పర్యవేక్షణాధికారి కోటేశ్వరి, అంగన్వాడికార్యకర్త బాలత్రిపుర సుందరి, ఆశకార్యకర్త శేషమ్మ తదితరులుపాల్గొన్నారు.

కరుణామయి విద్యాలయాల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణి

విశాలాంధ్ర - రాపూరు :మండలంలోని రాపూరు,గోనుపల్లిలో వున్న శ్రీకరుణామయి విద్యాలయ లలో బుదవారం శ్రీమాతృదేవి విశ్వ శాంతి ఆశ్రమ మేనేజింగ్ ట్రస్ట్ విజ య్ భరత్ వారి చేతుల మీదుగా ఉచితంగా పాఠ్యపుస్తకములు, స్టడీ మెటీరియల్, మరియు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాపూరు లో విద్యాలయ ప్రిన్స్ పాల్ శంకరయ్య అద్వార్యాన విద్యార్ధులకు భరత్ చెతులమీదుగా అందజె సారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ శ్రీవిజయేశ్వరి అమ్మ వారు పేద విద్యార్థులకు అన్ని రకా ల వసతులతో పాఠశాలను ప్రారంభించి ఉచితముగా వ్యాన్ ఉచితంగా పాఠ్య పుస్తకములు ప్రతివిద్యార్థికి అందిస్తున్నామని కావున గ్రామీణ ప్రాంతాలలోని తల్లింద్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించి కోవలసి నదిగా కోరుతున్నామని. విద్యార్థు లు క్రమశిక్షణతో చక్కగా చదివిఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు శ్రీకరుణామయి విద్యాలయమునకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రధా నోపాధ్యా యులు, శంకరయ్య మా ట్లాడుతూ ఈవిద్యా సంవత్సరం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 350 మంది విద్యార్థులకు ఉచిత ముగా పాఠ్య పుస్తకములు, అందించారన్నారు. అలాగే త్వరలో అందరు విద్యార్థులకు 3జతల యూనిఫాం,'షూ బెల్టు, డైరీలు అన్నియు మాతృ దేవి ఆశ్రమ ట్రస్టు ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కా ర్యక్రంలో విద్యార్థినీ విద్యార్థులు. వారి తల్లిదండ్రులు, మరియు ప్రిన్సిపాల్ వెంకట రాముడు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గోనుపల్లి గ్రామంలోని శ్రీ కరుణామయి వి ద్యాలయంలో ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య అద్వర్యాన,పాఠశాల ఇంచార్జీ అయిన వేంకట్‌రాయుడుతో మెనిజింగ్ డైరెక్టర్ పి వి భరత్ చెతులమీదుగా విద్యార్ధులకు ఉచితంగా పాఠ్యాపుస్తకాలు, మెటీరియ ల్స్,నోటు పుస్తకాలు అందజెసారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు,సాయి వినోద్,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : విద్యార్థులు బాగా చదువుకోవాలని, అప్పుడే వారికి ఉజ్వల భవిషత్తు ఉంటుందని కందుకూరు ఉప విద్యాశాధికారి ఎంవివి ప్రసాదరావు, ఎంఈఓ కె సుబ్బారెడ్డి అన్నారు. 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి పోస్టాఫీసు కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివైఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అక్షరాస్యులైనప్పుడే అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే ఉపాధ్యాయులు పిల్లలుకు నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు. ఎంఈఓ కె సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడి ఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్చేందుకు నేను బడికి పోతా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు చదువు యొక్క విశిష్టతను వివరించి వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు రమణయ్య, విప్రనారాయణ, ప్రసాదరావు, చిత్తూరు వెంకటేశ్వర్లు, సుధాకర్ రావు, వెంకటరెడ్డి, పీడీలు శ్రీనివాసరావు, నరసింహం, సీఆర్ఎంటి ఎం.వి రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.